తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
12 జూన్ 2026
పేజీలు : 8
Follow :

# స్థానిక ప్రజల కోరిక మేరకే నిరంతర అభివృద్ధి

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

**కరీంనగర్ రూరల్, జూన్ 11 (జనంసాక్షి) :**
కరీంనగర్ రూరల్ మండలం ముగ్దుంపూర్, బహదూర్ఖాన్ పేట్ లో సుడా నిధులతో పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ముగ్దుంపూర్ మెయిన్ రోడ్డు ఆనుకొని 5 లక్షలతో డ్రెయిన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బహదూర్ఖాన్ పేట్ లో 10 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక ప్రజల కోరిక మేరకు అవసరమైన చోట అభివృద్ధికి నిరంతరంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాబోయే రోజుల్లో ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో శ్రీగిరి రంగారావు, బహద్దూర్ఖాన్ పేట్ సర్పంచ్ గుర్రం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ రమేష్, వార్డ్ మెంబర్ తప్పట్ల అంజయ్య, దుబ్బపల్లి సర్పంచ్ మోతే ప్రశాంత్ రెడ్డి, చామనపల్లి సర్పంచ్ బోగొండ అయిలయ్య, చర్లబుత్కూర్ సర్పంచ్ కూర నరేష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మహేందర్, మొగ్దుంపూర్ గ్రామ వార్డ్ మెంబర్ మల్లారెడ్డి, సిరిగిరి రంగారావు, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## అందుబాటులో ఉండాలి, వైద్యం అందించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, జూన్ 11 (జనం సాక్షి);**
వైద్యులు,సిబ్బంది అందుబాటులో ఉండాలని,మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు.ఏ ఎన్ సీ నమోదు,ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు.వ్యాక్సిన్ గది,మందులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని,ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు,చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు,పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు.సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కామారెడ్డిలో విషాదం

# చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి మృతి

### ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.12 లక్షలు నష్టం..

### అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడినట్లు అనుమానం

### ఎమ్మార్ కాలనీలో విషాద ఛాయలు.. కుటుంబ సభ్యుల రోదనలు కలచివేత

### కామారెడ్డిలో విషాదం.. చెట్టుకు ఉరివేసుకుని వ్యక్తి మృతి

**కామారెడ్డి ప్రతినిధి జూన్11 (జనంసాక్షి) :** కామారెడ్డి పట్టణంలోని రామారెడ్డి రోడ్డులో చర్చి వెనకాల ఉన్న పొదల్లో ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందిన ఘటన గురువారం వెలుగు లోకి వచ్చింది. మృతుడు అంకం క్రాంతి కుమార్ (సుమారు 40 సంవత్సరాలు) గా పోలీసులు గుర్తించారు. ఆయన కామారెడ్డి పట్టణంలోని ఎమ్మార్ కాలనీ నివాసి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు, స్థానికుల సమాచారం మేరకు క్రాంతి కుమార్ కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌కు అలవాటు పడి సుమారు రూ.12 లక్షల వరకు నష్టపోయినట్లు తెలుస్తోంది. దీంతో ఆర్థిక ఇబ్బందులు, అప్పుల ఒత్తిడి కారణంగా తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అప్పుల భారాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.




మృతుడికి భార్య లావణ్య, కుమార్తె సంయుక్త, కవల కుమారులు విఘ్నేష్, వినాయక్ ఉన్నారు. కుటుంబ సభ్యుల రోదనలు స్థానికులను కలచివేశాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు పోస్టుమార్టం నివేదిక, విచారణ అనంతరం పేర్కొన్నారు. ::: భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐనరహరి తెలిపారు.

# లే అవుట్ ఓపెన్ స్పేస్‌లలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- బడులు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
- ప్రమాదాలు జరుగకుండా పాడుబడిన బావులను పూడ్చివేయించాలి
- ఎం.పీ.ఓలతో సమీక్షలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11(జనంసాక్షి):**
లే అవుట్ ప్లాట్లకు సంబంధించిన ఓపెన్ స్పేస్‌లలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎలాంటి నిర్మాణాలకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమిస్తూ ఎవరైనా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం మండల పంచాయతీ అధికారుల (ఎం.పి.ఓలు)తో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. లే అవుట్‌లలో ప్రజా అవసరాల కోసం 10 శాతం మేరకు కేటాయించబడిన ఓపెన్ స్పేస్‌లు, పార్కులు, ఇతర సామూహిక వినియోగ స్థలాలను పరిరక్షించడం అధికారులు, స్థానిక సంస్థల బాధ్యత అని కలెక్టర్ గుర్తు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఈ ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఎం.పీ.ఓలను ఆదేశించారు. పలుచోట్ల ఓపెన్ స్పేస్ లలో నిర్మాణాలు జరుగుతున్నాయని తనకు ఫిర్యాదులు వస్తున్నాయని, సంబంధిత ఎం.పీ.ఓలపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తూ నిర్మాణాలు చేపట్టే వారిని ఎంతమాత్రం ఉపేక్షించకూడదని, అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించరాదని సూచించారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించినా, అవకతవకలకు ఆస్కారం కల్పించినా సంబంధిత మండల పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులపై వేటు తప్పదని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి మండలంలో లే అవుట్ ఓపెన్ స్పేస్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలు లేదా అనధికార నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే నోటీసులు జారీ చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాములు, తేళ్ళు, ఇతర విష కీటకాల బారిన పడి విద్యార్థులు ప్రమాదాలకు లోను కాకుండా బడులు, అంగన్వాడి సెంటర్ల పరిసరాలలో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు వంటివి ఉన్నట్లయితే వెంటనే వాటిని శుభ్రం చేయించాలని అన్నారు. సర్పంచ్ లు, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వాములు చేస్తూ అవసరమైతే శ్రమదానం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా నిరుపయోగంగా పాడుబడిన బావులు ఉంటే, తక్షణమే వాటిని పూడ్చివేయించాలని, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అపరిశుభ్ర పరిసరాల వల్ల ఎక్కడైనా విద్యార్థులు ఎవరైనా ప్రమాదానికి గురైతే సంబంధిత ఎం.పీ.ఓలు, పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో విఆర్కే ఎస్సార్కే విద్యార్థుల ప్రభంజనం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 11 (జనంసాక్షి):** గురువారం ప్రకటించి నటువంటి ఇంటర్మీడియట్ ఇంప్రూవ్ మెంట్ ఫలితాలలో వి ఆర్ కే ,ఎస్సార్కే జూనియర్ కళాశాలల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచడం జరిగింది.ఈ సందర్భంగా కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నేడు విడుదలైనటువంటి ఇంటర్మీడియట్ ఫలితాలలో విఆర్కే ఎస్సార్కే విద్యార్థులు ఎస్. శ్రీవల్లి 496/500 రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు మరియు జోబియా తన్వీర్ 437/440 వంటి మార్కులతో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచడం జరిగింది. ఈ ఉత్తమ ప్రతిభ కనబడడానికి సహకరించినటువంటి విద్యార్థులను , లెక్చరర్లను మరియు తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి , డీన్ నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపల్ నరేష్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైన దాడిలో లేగదుడ మృతి

**బాధిత రైతును ఆదుకోవాలని అంటున్న తోటి రైతులు..**



**చిగురుమామిడి జూన్ 11 (జనంసాక్షి):** మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంద ఎల్లయ్య సుందరగిరి గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన లీగ దూడపై గురువారం తెల్లవారుజామున హైన దాడి చేసి చంపినట్లు బాధిత రైతు ఎల్లయ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సమాచారాన్ని ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అనంత రాములు సంఘటన స్థలానికి చేరుకొని మృతిచెందిన లేగదుడను పరిశీలించి రైతును ఓదార్చారు.వ్యవసాయ పొలం వద్ద పశువులను చాలా జాగ్రత్తగా సెక్యూరిటీ గల షెడ్డులో కట్టేసుకోవాలని,ఈ ప్రాంతంలో హైనా దాడులు పెరుగుతున్నాయని రైతులకు సూచించారు. దాదాపు 15వేల రూపాయల విలువగల రెండు సంవత్సరాల లేగ దూడ మృత్యువాత పడడంతో తాను తీవ్రంగా నష్టపోయానని తనను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు. బాధిత పేద రైతుకు ప్రభుత్వం 20వేల రూపాయల పరిహారాన్ని మంజూరు చేసి ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.

## మన బడి - మన బాధ్యత కార్యకమానికి బండి సంజయ్ పిలుపు

**కథలాపూర్, జూన్ 11(జనంసాక్షి)**

జూన్ 15వ తేదీన పాఠశాలలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 12 ఏళ్ల సేవా స్ఫూర్తితో కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి వర్యులు కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు 'మన బడి – మన బాధ్యత' కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా గురువారం రోజు బీజేపీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్నీ గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి టిఫిన్ కార్యక్రమాన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసి 13వ తారీఖున అన్నీ ప్రభుత్వ బడులను నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి శుభ్రం చేయాలనీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అన్నీ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





**మధుమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవన నిర్మించాలి విద్యార్థి సంఘ జేఏసీ నాయకులు డిమాండ్**

**బోధన్, జూన్ 11 ( జనంసాక్షి ) :**

బోధన్ పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో కొనసాగుతున్న మధమాలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని బోధన్ విద్యార్థి సంఘ జేఏసీ ఆధ్వర్యంలో బోధన్ ఆర్డీవోకు ప్రతినిధి బృందంగా వినతిపత్రం అందించారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన బోధన్ మదమలాంచ జూనియర్ కళాశాలకు సొంత భవనం లేక శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో కొనసాగుతుందని వెంటనే ప్రత్యేకంగా మదుమలంచా జూనియర్ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పేద విద్యార్థులు చదువుకుంటున్న కళాశాలకు ప్రభుత్వం వెంటనే ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించి నిర్మించాలని కోరారు. అదేవిధంగా బోధన్ లో ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్ లేదని వెంటనే సాంక్షన్ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల ను చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు డి నాగరాజు, టి సంజయ్, శ్రీకాంత్, రాజన్నలు పాల్గొన్నారు.

**జిల్లా ఉపాధ్యక్షుడు చింతల సాయి రెడ్డి కుటుంబానికి పరామర్శించిన జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్**



**పిట్లం జూన్ 11 (జనంసాక్షి)**

పిట్లం మండల పరిధిలోని చిన్న కొడపుగల్ గ్రామానికి చెందిన చింతల సాయి రెడ్డి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మాతృమూర్తి గతవారం స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. దివగంతురాలి చింతలి రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు వారికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆమె మృతి పట్ల కుటుంబ సభ్యులకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న కొడపుగల్ సొసైటీ చైర్మన్ జార నాగిరెడ్డి, ఎన్ఆర్ఐ భుజంగారి భాస్కర్ రెడ్డి, నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండరి, పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొని సంతాపాన్ని తెలియజేశారు.

**గ్రామ అభివృద్ధికి గ్రామపంచాయతీ పాలకవర్గం కట్టుబడి ఉంది సర్పంచ్ సుజాత శ్రవణ్ దేశాయ్**

**పిట్లం జూన్ 11 (జనం సాక్షి)**

పిట్లం మండల పరిధిలోని ఖాంబా పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేకాలం వర్షాకాలం కారణంగా గ్రామం వీధుల్లో ఎక్కడైనా మురికి నీరు నిల్వ ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని మరియు ఇంటి పరిసరాలు చుట్టూ ఎప్పటికప్పుడు మురికి నీరు నిల్వ లేకుండా చూడాలని మంచినీటి సరఫరా పై తగు అంశాలపై తీర్మానించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర అంజవ్వ, సెక్రటరీ అంబయ్య , వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## జగిత్యాల కళా బృందంతో..

# సైబర్ నేరల పై అవగాహన

**మల్లాపూర్, జూన్11(జనంసాక్షి )**

రోజు రోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మల్లాపూర్ ఇంచార్జ్ ఎస్సై గంగాధర్ స్పష్టం చేశారు.వెంకట్రావుపేట్ గ్రామం లో జగిత్యాల పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి సైబర్ నేరాలు, మూఢనమ్మకాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు ప్రమాదాలు, చైన్ స్నానచింగ్ ల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.కళా బృందం పాటలు, మ్యాజిక్ షోలతో ప్రజలను ఎంతగానో ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ ఎస్సై గంగాధర్ , సర్పంచ్ కనుముల వెంకటేష్, ఉప సర్పంచ్ తోట గంగా రెడ్డి, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా ఆర్.ఎం.పి ఎథిక్స్ కమిటీ జిల్లా చైర్మన్ గా కంకణాల ప్రభాకర్ రెడ్డి

**వీణవంక జూన్ 11 (జనంసాక్షి)**



వీణవంక కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్ఎంపీ,పీఎంపీ సంఘం ఎథిక్స్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రభాకర్ రెడ్డి నియామకమయ్యారు.వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన ఆర్ఎంపీ కంకణాల ప్రభాకర్ రెడ్డి ఆర్ఎంపీ,పీఎంపీ సంఘం అభివృద్ధి,సంఘ బలోపేతం,నైతిక విలువల పరిరక్షణకు అందిస్తున్న సేవలను గుర్తించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎథిక్స్ కమిటీ చైర్మన్ గా నియమిస్తున్నట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆర్ఎంపీ,పీఎంపీల సంఘం జోనల్ అధ్యక్షులు దొంతుల మనోహర్ ప్రకటనలో పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన జోనల్ అధ్యక్షులు దొంతుల మనోహర్,జోనల్ ప్రధాన కార్యదర్శి నరసింహరాజు, జోనల్ కోశాధికారి,జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి,జిల్లా కోశాధికారి యాదగిరి,సంపత్ లకు ఈ సందర్భంగా నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రభాకర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ యూనివర్సిటీ ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ ను కలసిన ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ అల్లె లావణ్య

**బోధన్, జూన్ 11 ( జనంసాక్షి ) :**

తెలంగాణ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్‌గా నియమితులైన అల్లె లావణ్య రమేష్ గురువారం తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ యాదగిరి రావు, యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం మరియు విద్యా ప్రమాణాల మెరుగుదలపై పలు అంశాలను చర్చించారు. అల్లే లావణ్య రమేష్ ఈ బాధ్యతలు విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.





## 49వ డివిజన్ కురుమవాడలో ఓపెన్ జిమ్ ప్రారంభించిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్ బ్యూరో, జూన్ 11 (జనంసాక్షి) :**

కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలోని 49వ డివిజన్ కురుమవాడ ప్రభుత్వ పాఠశాల సమీపంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, సీఎస్ఆర్ నిధుల ద్వారా మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, యువతలో ఫిట్‌నెస్ పట్ల అవగాహన పెంపొందించేందుకు ఓపెన్ జిమ్‌లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరమని, అందుకోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ వ్యాయామం చేయాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "ఫిట్ ఇండియా" పిలుపుకు అనుగుణంగా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామం పై దృష్టి సారించాలని కోరారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని మేయర్ తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనతో పాటు ఆరోగ్య, క్రీడా సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సీఎస్ఆర్ నిధులను ప్రజా ప్రయోజనాలకు వినియోగిస్తూ, సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తున్న మలయప్ప ఫౌండేషన్ ప్రతినిధులను ఆయన అభినందించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసిన ఈ ఓపెన్ జిమ్‌ను మహిళలు, యువకులు, వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ ఎన్నం లక్ష్మి ప్రకాష్ , కార్పొరేటర్లు కర్రె పద్మ అనిల్, గాజె రమ శివరామ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

### చెక్ పవర్ రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే

## ఉద్యమం తీవ్రతరం చేస్తాం: ఉపసర్పంచ్ ఆనంద్

**ముస్తాబాద్ జూన్ 11 (జనం సాక్షి)**



ముస్తాబాద్ మండల ఉపసర్పంచ్ ఫోరం సమావేశం గురువారం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఈ సందర్భంగా మొర్రాయిపల్లి ఉపసర్పంచ్, మండల ఉపసర్పంచ్ ఫోరం ఉపాధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ, 2018 జీఓ ప్రకారం ఉపసర్పంచ్‌లు ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్దతుతో గెలుపొందారని పేర్కొన్నారు. మధ్యలో ఏర్పడిన కొన్ని పరిపాలనా సమస్యలను కారణంగా చూపుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉపసర్పంచ్ ల హక్కులను హరించడం సరికాదని అన్నారు.ప్రభుత్వం తీసుకున్న చెక్ పవర్ రద్దు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహ రించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపసర్పంచ్ ల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ధర్నాలు, నిరసనలు చేపట్టి తమ హక్కు ల సాధన కోసం పోరాటం కొనసాగిస్తా మని స్పష్టం చేశారు. ఉపసర్పంచ్‌లకు గతంలో కల్పించిన అధికారాలను యథాతథంగా కొనసాగించాలని, స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు కోరారు. ఈ సమావేశంలో మండలంలోని పలువురు ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు మరియు ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతలో ఆదర్శంగా ఉంచాలి

**చొప్పదండి, జూన్ 11 (జనం సాక్షి):**

స్వచ్ఛతలో చొప్పదండి పట్టణ పురపాలక సంఘమును ఆదర్శంగా ఉంచే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణ పరిధిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇండ్ల నుండి తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించుటకు ఏర్పాటుచేసిన ప్రైవేట్ సానిటేషన్ వాహనం లకు ఆమె పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాలలో చెత్తాచెదారం వేయకుండా తడి చెత్త- పొడి చెత్త వేరువేరుగా చేసి సానిటేషన్ వాహనాలకు అప్పగించాలని పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఆ వాహనాలకు ఒక్కొక్క కుటుంబం నుండి 50 రూపాయల చొప్పున చెల్లించి



సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పెనుమండ్ల మానస- గంగయ్య గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్రెడ్డి, పిట్టల వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బస్వాపూర్‌లో విషాదం

### గుర్తు తెలియని వ్యాధితో 60 గొర్రెలు మృతి

**భిక్కనూరు జూన్ 11 (జనంసాక్షి):**



భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన కందూరి సాయిలు గొర్రెలమందలో సుమారు 60 గొర్రెలు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అమలుకున్నాయి, ఈఘటనతో బాధిత కుటుంబం తీవ్రఆర్థిక నష్టాన్ని చవిచూసింది,విషయం తెలుసుకున్న పశుసంవర్ధక శాఖ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు,మృతి చెందిన గొర్రెలలో ఒక దానిని పోస్టుమార్టం పరీక్ష నిమిత్తం నిజామాబాద్ అదనపు పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలకు(ఏ.డి.డి. ఎల్)పంపించగా, ప్రాథమిక పరిశీలనలో విషపదార్థం కారణంగా మృతిచెంది ఉండవచ్చు అని అనుమానం వ్యక్తం పరిచారు,తుది నిర్ధారణ కోసం ఫోరెన్సిక్ విశ్లేషణకు నమూనాలను పంపించారు,అస్వస్థతకు గురైన గొర్రెలకు విష ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన చికిత్స అందించడానికి కామారెడ్డి జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎం భరత్ ఆదేశాల మేరకు,భిక్కనూరు పశువైద్యాధికారి డాక్టర్ బి మౌనిక రెడ్డి,డాక్టర్ అనిల్ రెడ్డి,డాక్టర్ దేవేందర్,డాక్టర్ రామచందర్,డాక్టర్ రామ్ ప్రసాద్,ఆధ్వర్యంలో చికిత్స అందిస్తున్నారు.×ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు, అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ చరవాణి ద్వారా బాధితుడు కందూరి సాయిలు ను పరామర్శించి ధైర్యం చెప్పారు,ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు,ఈక్రమంలో తాసిల్దార్ సునీత దేవి ఘటన స్థలాన్ని సందర్శించి బాధితునికి ధైర్యం చెప్పి వ్యాధితో మృతి చెందిన గొర్రెలను పంచనామా నిర్వహించారు, బస్వాపూర్ గ్రామ సర్పంచ్ తుడుం పద్మ స్వామి, గోపాలమిత్ర సురేష్ పశు సంవర్ధక శాఖ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.





## బదనకల్ గ్రామంలో కొనుగోలు పూర్తి

**ముస్తాబాద్ జూన్ 11 (జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు పూర్తి . ఈ సందర్భంగా సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ సహకరించిన గ్రామ రైతులకు హమాలి సంఘం పెద్దలకు సొసైటీ సిబ్బందికి రైస్మిల్లర్స్ కి లారీ అసోసియేషన్ సభ్యులకు మండల అధికారులకు మండల సిబ్బందికి అందరికి కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను ఎన్నడూ లేని విధంగా 22,000 వేల క్వింటాళ్ల వరిధాన్యం మన గ్రామం నుండి పంపించడం జరిగింది ఇందుకు సహకరించిన హమాలి సంఘం సభ్యులకు శాలువతో సన్మానం చేసిన గ్రామ సర్పంచ్ చిగురు నరేష్ , వార్డ్ మెంబర్లు మా రెడ్డి వెంకట్ రెడ్డి, తుపాకుల యాదగిరి గౌడ్, ఇట్టేడి భూపాల్ రెడ్డి, మోట్ల వెంకటేష్ ఎలగందుల నరసింహులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**వీణవంక జూన్ 11(జనంసాక్షి)**



వీణవంక జమ్మికుంటలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ,ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ మాడ వనమాల-సాదవరెడ్డి లు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు,నాయకులకు పిలుపునిచ్చారు.వీణవంక మండల కేంద్రంలో గురువారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పార్టీ,రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు ఉంటుందని,ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హాజరవుతారని తెలిపారు. ప్రజలందరి పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని,ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయ వంతం చేయడానికి నేడు జమ్మికుంట ఎంపీఆర్ గార్డెన్ లో ఉదయం 10 గంట లకు జరిగే కార్యక్రమా నికి కార్యకర్తలు, నాయకులు, సర్పంచ్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ఎంపీపీ రాయిశెట్టి లత-శ్రీనివాస్, సర్పంచ్లు జడల రమేష్, దాసారపు సరోజన- రాజేంద్రప్రసాద్, నాయకులు కామిడీ శ్రీనివాస్ రెడ్డి,మర్రి స్వామి, మహిపాల్ రెడ్డి,కాసర్ల సుధాకర్,నీల శ్రీకాంత్,మధు,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం..

- డిగ్రీ విద్యార్థులకు పరీక్షల షెడ్యూల్ విడుదల..
- పరీక్షల కో-ఆర్డినేటర్ జి.సుబ్బారావు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించనున్న సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను అధికారులు ప్రకటించారని కో-ఆర్డినేటర్ జి. సుబ్బారావు తెలిపారు. ఈ పరీక్షలు బీఏ, బీకాం., బిఎస్సి కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు నిర్వహించనున్నట్లు సుబ్బారావు పేర్కొన్నారు. సంబంధిత సంవత్సరాల విద్యార్థులు తమ సెమిస్టర్ పరీక్షలకు హాజరుకావాలని విశ్వవిద్యాలయ అధికారులు సూచించారు.



**పరీక్షల తేదీలు**
ప్రథమ సంవత్సరం (I Year)
ఎఎ సెమిస్టర్ పరీక్షలు:తేదీలు: 14-06-2026 నుండి 19-06-2026 వరకు. ద్వితీయ సంవత్సరం, ఎఎ సెమిస్టర్ పరీక్షలు తేదీలు: 22-06-2026 నుండి 29-06-2026 వరకు. తృతీయ సంవత్సరం, ఎఎ సెమిస్టర్ పరీక్షలు తేదీలు: 01-07-2026 నుండి 07-07-2026 వరకు. పరీక్ష సమయం..అన్ని పరీక్షలు మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడతాయి.

**హాల్ టికెట్లపై సూచనలు**
విద్యార్థులు తమ హాల్ టికెట్లను ముందుగానే డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షా కేంద్రానికి తీసుకురావాలని అధికారులు సూచించారు. హాల్ టికెట్లు నెట్ సెంటర్ల ద్వారా లేదా విశ్వవిద్యాలయం అందుబాటులో ఉంచిన విధానంలో పొందవచ్చు.

**అధికారుల ప్రకటన**
ఈ వివరాలను అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ జి. సుబ్బారావు,ళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా ఒక వెల్లడించారు.
విద్యార్థులు పరీక్షల తేదీలను గమనించి, తగిన విధంగా సిద్ధమై సమయానికి పరీక్షలకు హాజరు కావాలని వారు సూచించారు.



## బస్తీ ధవాఖాన ను ఆకస్మికను
# తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ

**నిజామాబాద్ అర్బన్ జూన్ 11: జనంసాక్షి**
సీతారాం నగర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నాగారంలో గల బస్తి దావకానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి రాజశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్తీ దవాఖానల్లో ప్రస్తుత సీజన్ లో ఎదురయ్యే ప్రజారోగ్య సమస్యలైన వడదెబ్బ మొదలగు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సరిపడా మందులను ఉంచుకోవాలని ముఖ్యంగా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను వడదెబ్బకు గురయ్యే ఆస్కారం ఉన్నటువంటి చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు వయోవృద్ధులు మరియు ఇతర దీర్ఘకాల వ్యాధుల వారిని ,ప్రత్యేక శ్రద్ధతో వడిదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల హాజరు రిజిస్టర్లు, ఓపి రిజిస్టర్ ,మందుల స్టాకు రిజిస్టర్ వివిధ రకాల రిజిస్టర్ లను రిపోర్టులను తనిఖీ చేశారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించి సమయానికి హాజరుకావాలని, నియమ నిబంధనలు ఉల్లంఘించి విధులకు గైర్హాజరయ్యే ఉద్యోగులకు శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఉపకేంద్ర పరిధిలో కేటాయించినటువంటి లక్ష్యాలను 100% పూర్తి చేయాలని ఈ సందర్భంగా వైద్య సిబ్బందిని కోరారు. తనిఖీ సమయంలో బస్తీ దవాకానా వైద్యులు శాదాబ్,నర్సింగ్ తదితరులు ఉన్నారు.

## నేషనల్ సర్జన్స్ వీక్ సందర్భంగా
# ఉచిత సర్జికల్ క్యాంప్

కరీంనగర్ **జూన్ 11(జనంసాక్షి)**
కరీంనగర్‌లో నేషనల్ సర్జన్స్ వీక్ సందర్భంగా వాసుదేవా హాస్పిటల్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్, అలయన్స్ క్లబ్ సంయుక్తంగా స్థానిక ఐఎంఎల్ డిపోలో ఉచిత సర్జికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంప్‌లో సుమారు 250 మంది హమాలీలు, ట్రాన్స్‌పోర్టర్లు, కార్మికులు మరియు సిబ్బంది వైద్య సేవలు పొందారు.
వైద్య పరీక్షల్లో 10 మందిలో పైల్స్ సమస్యలు, ఇద్దరిలో థైరాయిడ్ మరియు బ్రెస్ట్ కంతులు గుర్తించారు. తొలి 100 మందికి ఉచితంగా షుగర్, థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు. గుర్తించిన ఇద్దరు థైరాయిడ్ రోగులకు ఉచిత శస్త్రచికిత్సలు చేయనున్నట్లు కెఎఎస్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఐఎంఎల్ డిపో కార్మికులకు వాసుదేవా హాస్పిటల్‌లో నెల రోజుల పాటు ఉచిత ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలపై 50 శాతం రాయితీ అందించనున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పలువురు వైద్యులు, ఐఎంఎల్ డిపో అధికారులు, అలయన్స్ క్లబ్ ప్రతినిధులు, వాసుదేవా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.






# ఇంటిని ఢీకొన్న మట్టి ట్రాక్టర్..

**ముత్తారం జూన్ 11(జనంసాక్షి)**
అతివేగంగా వచ్చిన ట్రాక్టర్ అదుపుతప్పి ఇంటిని ఢీకొట్టిన ఘటన ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందినఒ వ్యక్తి ట్రాక్టర్ ను రైతు పొలల అవసరాల నిమిత్తం చెరువు నుండి ట్రాక్టర్‌తో మైనర్ డ్రైవర్ అతివేగంగా వెళ్తుండగా, అదుపుతప్పింది. వేగంగా వెళ్లి రోడ్డు పక్కన ఉన్న ఓ ఇంటి వెనుకాల గోడను,కొట్టడంతో ఇంటి యజమానికి స్వల్ప నష్టం జరిగింది. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పింది. అయితే ఇంటి వెనుక గోడ ధ్వంసమయ్యాయి స్వల్ప నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. మైనర్ పిల్లలతోటి డ్రైవింగ్ చేపించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనర్ పిల్లాడితో డ్రైవింగ్ చేపించిన వ్యక్తి పైన కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని ప్రమాద తీవ్రతను చూసిన గ్రామస్తులు కొంతసేపు భయాందోళనకు గురయ్యారు. గ్రామంలో వేగంగా వాహనాలపైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన సర్పంచ్ చంద్రశేఖర్

**పిట్లం జూన్ 11(జనంసాక్షి)**
పిట్లం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ పరిధి పెద్ద చెరువు లో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ చంద్రశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కూలీల హాజరు, పని కొలతలు ను తనిఖీ చేశారు. కూలీలకు సకాలంలో వేతనాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పనిలో నాణ్యత పాటించాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొలతలు తీయాలని కూలీలకు తెలిపారు. ఎండా కారణంగా వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తగా పనులు చేసుకోవాలని ఉపాధి కూలీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బలరాం, టెక్నికల్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొన్నారు.



# పుట్ట మధు పై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదు

- పూదరి సత్యనారాయణ పై కేసు కుట్ర పూరీతమే..
- ఆరు గ్యారీంటీలు అటకెక్కించినట్లే...
- రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంథనిలో పుట్ట మధు విజయం తధ్యం
- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

**ముత్తారం, జూన్ 11(జనంసాక్షి):**
మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి పుట్ట మధు పై అర్ధ రహిత విమర్శలు చేస్తే సహించేది లేదని ముత్తారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ . అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆత్మహత్య కేసులో ఎలాంటి ప్రమేయం లేని బీఆర్ఎస్ నాయకుడు పూదరి సత్యనారాయణ గౌడ్ పై కేసు అక్రమైనదాని ఇందులో నూటికి నూరు పాళ్ళు రాజకీయ కుట్ర దాగివుందని ఆరోపించారు. ఆత్మహత్య కేసులో ఏది వాస్తవమో... ఏది అవాస్తవమో.. కండ్లున్న చూడలేని కబోదుల్లా కాంగ్రెస్ నాయకులు వ్యవహారిస్తున్నారని ఏద్దెవా చేశారు. మంథని నియోజకవర్గంలో అధికార పార్టీని ప్రశ్నిస్తే చాలు ఆ ప్రశ్నించే గొంతుకులను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అధికార పార్టీ నేతల మెప్పు కోసం పోలీసులు అత్యుత్సాహం చూపిస్తుండడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో మాయ మాటలతో గారడీ గ్యారింటీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారింటీలను అటకెక్కించినట్లే మంథని సెగ్మెంట్ లో కూడా మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్ళదీస్తుందన్నారు. దాదాపు 40 ఏళ్ల పాటు మంథనిలో అధికారంలో ఉన్న తండ్రి కొడుకుల కాలంలో చేయలేనటువంటి రింగు రోడ్డును పుట్ట మధు హయాంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. తాము చేయలేని రింగు రోడ్డును కూడా తామే చేసినట్లు ప్రగల్భాలు పలకడం చూసి జనాలు విస్తూపోతున్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మంథని నియోజకవర్గం నుండి గెలుపొంది నలుగున్నారేండ్ల కాలంలోనే ఎంతో అభివృద్ధి చేసినారని తాము చేసిన అభివృద్ధి పై బహిరంగ చర్చకుయైన సంసిద్దంగా ఉన్నట్లు వెల్లడించారు. మంథని మట్టి బిడ్డ పుట్ట మధు అధికారంలో ఉన్న ప్రతి పక్షంలో ఉన్నా ఎప్పుడు మంథని ప్రాంత ప్రజల కష్ట సుఖాల్లో తోడుండే నాయకుడని అలాంటి నాయకుడిని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు, బలహీన వర్గాల ప్రజల పెన్నిధి పుట్ట మధును గెలిపించుకోవాలనే సంకల్పంతో ప్రజలు ఉన్నారన్నారు. ఏది ఏమైనా పుట్ట మధు విజయాన్ని ఎవ్వరు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ పోతిపెద్ది రమణరెడ్డి, నాయకులు సల్ల సమ్మయ్య, రామగాళ్ల మధుకర్, గాధం శ్రీనివాస్, తిత్తుల శ్రీనివాస్,ఊట్ల శ్రీనివాస్,గట్టు రమేష్,అమ్ము శ్రీనివాస్,పెయ్యాల అంజి,అలువోజు రవీందర్,నాంసాని సమ్మయ్య, అమ్ము కుమార్,బాలమల్లు, తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాల్లో కామధేను కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సిరికొండ, జూన్ 11(జనంసాక్షి ):** ఈరోజు విడుదలైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాల్లో సిరికొండ మండల కేంద్రంలోని కామధేను జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఇంటర్ ప్రథమ సంవత్సర ఎంపీసీ విభాగంలో విద్యార్థి డి. యశ్వంత్ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 6వ ర్యాంకు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీనర్సయ్య తెలిపారు.అదేవిధంగా విద్యార్థినులు ఎం. శ్రావణి 470 మార్కులకు గాను 445 మార్కులు, సీహెచ్. లక్ష్మీప్రసన్న 470 మార్కులకు గాను 435 మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన డి. యశ్వంత్‌ను కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అన్నారు.




ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నరేందర్, ప్రశాంత్, శ్రీవాణి, అఖిల తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



## సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ సభ్యుడిగా సబ్బని రమేష్‌కు అరుదైన గౌరవం

హుజురాబాద్, జూన్ 11 (జనం సాక్షి) :
కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ నాయకులు సబ్బని రమేష్ ను భారత ప్రభుత్వానికి చెందిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిలిం సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) సభ్యుడిగా నియమిస్తూ రీజినల్ ఆఫీసర్ డాక్టర్ రాహుల్ గౌలికర్ ఉత్తర్వులు చేశారు. హుజురాబాద్ పట్టణానికి గర్వకారణమని బీజేపీ నాయకులు పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న సబ్బని రమేష్ కేంద్ర స్థాయిలో ఈ అవకాశం రావడం పట్ల హుజురాబాద్ పట్టణ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సబ్బని రమేష్ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డికి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డికి, పార్టీకి చెందిన ఇతర నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, సంస్థ ప్రతిష్టను పెంపొందించేందుకు కృషి చేస్తానని సబ్బని రమేష్ తెలిపారు.

# మారుమూల పల్లెలకూ ఆర్టీసీ సేవలను విస్తరించాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 జనంసాక్షి :** విద్యార్థులకు, ప్రజలకు, రైతులకు రవాణా వసతి మెరుగుపర్చేందుకు వీలుగా మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలను విస్తరించాలని, ప్రజలు రాకపోకలు సాగించే రూట్లలో బస్సు సర్వీసులు నడపాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులను ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడం, ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలలో ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు రావడాన్ని దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఐ.డీ.ఓ.సీలో ఆర్టీసీ అధికారులు, మండల పరిషత్ అధికారుల(ఎం.పీ.ఓ)తో ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఆయా మండలాల పరిధిలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అవసరమైన మారుమూల గ్రామాలు, తండాల వివరాలను ఎం.పీ.ఓల ద్వారా సేకరించి, ఆ జాబితాను ఆర్టీసీ అధికారులకు అందజేయించారు.ప్రజల రవాణా అవసరాలకు అనుగుణంగా ఆయా ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపించాలని కలెక్టర్ సూచించారు. ప్రజల రాకపోకలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలకు బస్సు సర్వీసులు నడపడం వల్ల అటు ప్రజలకు రవాణా సౌలభ్యం ఏర్పడడంతో పాటు ఆర్టీసీ సంస్థకు కూడా తగిన ఆదాయం సమకూరుతుందని అన్నారు. ప్రస్తుతం పాఠశాలలు పునః ప్రారంభం కానున్నాయని, ఖరీఫ్ సీజన్ పంటలు విత్తుకునేందుకు రైతులు ఎరువులు, విత్తనాలు, క్రిమి సంహారక మందుల కోసం రాకపోకలు సాగిస్తారని, ప్రజలు తమ దైనందిన అవసరాల కోసం రవాణా వసతిపై ఆధారపడతారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆయా నివాస ప్రాంతాలు, మారుమూల గ్రామాలకు కొత్తగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడిపించాలని, అవసరమైన చోట ప్రయాణికులు, ప్రజల రద్దీని బట్టి బస్సు ట్రిప్పుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీ అధికారులకు సూచించారు. ఎం.పీ.ఓలు ప్రతిపాదించిన జాబితాను పరిశీలించి, అవసరం ఉన్న అన్ని రూట్లలో ఆర్టీసీ బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కొత్తగా ఏర్పడిన నివాస ప్రాంతాల ప్రజలకు కూడా రవాణా వసతి ఉండాలన్నారు.ప్రతిపాదిత రూట్లలో వచ్చే సోమవారం నుండి ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని, పక్షం రోజుల తరువాత తాను మరోమారు సమీక్ష నిర్వహిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, ఆర్టీసీ ఆర్.ఎం మూర్తి, డిప్యూటి ఆర్.ఎం మధుసూదన్, డిపో-1 మేనేజర్ ఆనంద్, అన్ని మండలాల ఎం.పీ.ఓలు పాల్గొన్నారు.

# ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల్లోనూ బాలికలదే పై చేయి

### జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 జనం సాక్షి :** 2025బి26 విద్యా సంవత్సరానికి గాను నిజామాబాద్ జిల్లాలో గత మే నెలలో ఇంటర్ బోర్డు నిర్వహించిన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో బాలికలు అధిక శాతం ఉత్తీర్ణులయ్యారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. నిజామాబాద్ జిల్లాలో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థినిలు 5,241 మంది పరీక్షలకు హాజరు కాగా 3,839 మంది పాసై 73.25% ఉత్తీర్ణత సాధించారు. అలాగే జనరల్ మొదటి సంవత్సరం బాలురు 4,908 మంది హాజరు కాగా 2,687 మంది విద్యార్థులు పాసై 54.77% ఉత్తీర్ణత సాధించారు. మొత్తం జనరల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 10,147 మంది హాజరు కాగా 6,526 మంది పాసై 64.31% సాధించారు.అలాగే మొదటి సంవత్సరం వొకేషనల్ బాలికలు 329 మంది పరీక్షలు హాజరుకాగా 257 మంది పాసై 78.12% ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ బాలురు 960 మంది పరీక్షలకు హాజరై 679 మంది పాసై 70.73% ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 1,289 మంది పరీక్షలకు హాజరు కాగా 931 మంది పాసై 72.61 శాతం ఉత్తీర్ణత సాధించారు.అలాగే రెండవ సంవత్సరం జనరల్ బాలికలు 2,066 పరీక్షలకు హాజరు కాగా 1,204 పాస్ అయి 58.28 శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్య అధికారి తెలియజేశారు అలాగే జనరల్ రెండో సంవత్సరం బాలురు 3,470 మంది పరీక్షలకు హాజరు కాగా 1,896 మంది పాసై 54.84 శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. మొత్తం రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు 5,536 మంది పరీక్షలకు హాజరు కాగా 3,100 మంది విద్యార్థులు పాసై 56 శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు. అలాగే వోకేషనల్ 2వ సంవత్సరం బాలికలు 162 మంది పరీక్షలకు హాజరై 106 మంది పాసై 65.43% ఉత్తీర్ణత సాధించారనీ తెలియజేశారు.ఒకేషనల్ 2వ సంవత్సరం బాలురు 771 మంది పరీక్షలు హాజరై 420 మంది పాస్ కాగా 54.45% ఉత్తీర్ణత సాధించారని ఆయన తెలిపారు. మొత్తం ఒకేషనల్ 933 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరై 526 మంది పాస్ కాగా 56.38% ఉత్తీర్ణత సాధించారనీ జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు.

# ప్రాజెక్టుల పూడిక ఎప్పుడు తీస్తారు

### యాడది కింద చెప్పిన మాటే ఇప్పుడు చెప్తున్నారు:వేల్పూర్ భూమయ్య




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 11 జనంసాక్షి :** తెలంగాణ వరప్రదాయనిగా ఉన్న నిజం సాగర్, శ్రీరామ్ సాగర్ లలో చేరిన పూడిక తీయించి అందులోనీటిని నింపుతామని చెప్పిన మాటకు ఏడాది మీద రెండు నెలలు కావస్తున్న అదే మాట మాట్లాడడంలో అర్థం లేదని భూమయ్య అన్నారు.ఈ విధంగా రైతులను మోసం చేయడం కాకుండా, స్పష్టంగా పూడిక తీతలకు బడ్జెట్ లొ ఎన్ని నిధులు కేటాయించారు.ఎంత సమయంలో పనులు ప్రారంభించి పూర్తి చేస్తారని చెప్పాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఏకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. తేదీ 11-06-2026 రోజున నగరం లోని సాయినగర్ లొ గల ఆకుల హన్మంత్ హల్లో జిల్లా ఉపాధ్యక్షులు అగ్గు ఎర్రనతో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లొ భూమయ్య మాట్లాడుతూ నిన్న వర్ని మండలంలోని సిద్దాపూర్ జాకోర ప్రాంతంలో లిఫ్ట్ పనుల పరిశీలన ప్రారంభసానికి వచ్చిన రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మాత్యులు ఉత్తర కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ త్వరలో నిజం సాగర్,శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు లొ చేరిన పూడిక తీయుట పనులు చేపట్టనున్నామని మాట్లాడినారు. అదే మాట ను 2025 ఏప్రిల్ 21న తెలంగాణ ప్రాంతీయ రైతు మహోత్సవ కార్యక్రమానికి మంత్రులు ఉత్తంకుమార్, తుమ్మల నాగేశ్వరరావు ఆనాడు కూడా త్వరలోనే ఈ ప్రాజెక్టు పూడిక పనులు చేపడుతామని ఆ ప్రాంత రైతాంగానికి హామీ ఇచ్చారు. ఎంత కాలం మీరు ఈ విధమైన మాటలతో రైతులను మోసపుచ్చుతారని మా ఎఐకెఎంఎస్ తరపున మిమ్మల్ని అడుగుతున్నాం. వీటితోపాటు జిల్లాలో నిజాంబాద్ రూరల్ నియోజకవర్గం లోని గడుకోలు సెగ్మెంట్ కు నీళ్ల అందించే మంచిప్ప 21 ప్యాకేజీ పనులు సగం వరకు పూర్తాయి మధ్యలో ఆగిపోయినాయి. ప్రభుత్వం లో ఉన్న నాయకులను, శాసనసభ్యులు ఆర్ భూపాతి రెడ్డి కి కలిసిన రైతులకు త్వరలో ఈ పనులను ప్రారంభించి పూర్తి చేస్తాం అంటున్నారు. ఇది కూడా గాలిలో మాటలాగనే ఉన్నది 21 ప్యాకేజీ పనులకు గాను తగిన నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేసినట్లయితే దీని కింద గల 84 వేల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాం.ఇప్పటికైనా నిర్దిష్టంగా శ్రీరామ్ సాగర్,నిజం సాగర్, మంచిప్ప 21 ప్యాకేజీ పనులకు ఎన్ని నిధులు కేటాయిస్తున్నారు,ఎంత సమయంలో పూర్తి చేస్తారు.ఆ విషయాన్నీ ముందుగా ఈ ప్రాంత రైతాంగానికి తెలియజేయాలని వాటి అమలుకు చర్యలు చేపట్టగలరని ఈ సందర్భంగా ఎఐకెఎంఎస్ తరపున తమరిని కోరుకుంటున్నామని భూమయ్య తెలిపారు.

## అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా ఎస్ఆర్ఆర్ కళాశాల అవగాహన ర్యాలీ




కరీంనగర్ టౌన్, జూన్ 11 (జనంసాక్షి)
కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (అటానమస్) ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అడ్మిషన్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ కళాశాలలో అందుబాటులో ఉన్న డిగ్రీ కోర్సులు, డిజిటల్ లెర్నింగ్ వనరులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ప్లేస్‌మెంట్ అవకాశాలపై అవగాహన కల్పించారు. అడ్మిషన్స్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కె. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఏఈడిపి కోర్సులు విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తాయని తెలిపారు. దోస్త్ కోఆర్డినేటర్ డా. ఆర్. రామకృష్ణ మాట్లాడుతూ దోస్త్ మూడో విడత ప్రవేశాల నమోదు జూన్ 15 వరకు కొనసాగుతుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాళ్లు పి. నితిన్, టి. రాజయ్య, ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, డా. హర్ప్రీత్ కౌర్, డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, డా. ఎం. సత్యప్రకాశ్ తదితర అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## యాదవ సమాజానికి తీరని లోటు

### గోపు అయిలయ్య యాదవ్‌కు ఘన నివాళులు

గోదావరిఖని, జనంసాక్షి :
యాదవ కుల బాంధవుడు, యాదవ సమాజ అభ్యున్నతికి కృషి చేసిన ప్రముఖ నాయకుడు, మర్యాద గోపన్న కీ.శే. గోపు అయిలయ్య యాదవ్ సంతాప సభను శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ కుల పెద్దలు, కుల బాంధవులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అయిలయ్య యాదవ్ సేవలను స్మరించుకున్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీధర్ యాదవ్, గుంపుల ఓదెలు యాదవ్, మేకల సమ్మయ్య యాదవ్ (బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్), ఎం.కే. యాదవ్, గుండబోయిన వెంకన్న యాదవ్, మేకల పెద్ద కొమురయ్య యాదవ్, అంబటి నరేష్ యాదవ్, మెండే లింగయ్య యాదవ్, ఆవుల రాజేష్ యాదవ్, కొమ్ము చందు యాదవ్, మేకల గోపాలకృష్ణ యాదవ్, గుండబోయిన సదన్ యాదవ్, పున్నం యాదవ్, కావేటి మల్లేష్ యాదవ్, ముస్కె శంకర్ యాదవ్, ముస్కె లక్ష్మణ్ యాదవ్, ఎల్క కొమురయ్య యాదవ్, మెండే పోశం యాదవ్, రాజం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
గోపు అయిలయ్య యాదవ్ మరణం యాదవ సమాజానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు.




## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన సర్పంచ్ మేకల మారుతి

పిట్లం జూన్ 11 (జనంసాక్షి)
పిట్లం మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాలు ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యతలకు అందజేసినట్ల సర్పంచ్ మేకల మారుతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన ఉపాసి రవి కూతురు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో వేల రూపాయలు ఖర్చుపెట్టి ఆర్థికంగా నష్టపోయాడని అన్నారు. అలా నష్టపోకుండా ఉండేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తు చేసుకున్నాడని అతనికి ఈ రోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక పేదల అభివృద్ధి చెందేందుకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి గడపగడపకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఉపాసి మారుతీ రావు వార్డు సభ్యులు కృష్ణ ,తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వామ్యం ఎంతో అవసరం

### ప్రాంతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనక జ్యోతి..

గోదావరిఖని, జనంసాక్షి :
99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ప్రాంతీయ కార్యాలయం, రామగుండం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ప్రాంతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనక జ్యోతి తెలిపారు.?గురువారం గోదావరిఖనిలోని జ్యోతినగర్ జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల వేదికగా ఎన్.సి.సి విద్యార్థులకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలు, భూమి, నీరు, జీవ వ్యవస్థలకు వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ సైంటిస్ట్ ఇ.కనకజ్యోతి మాట్లాడుతూ నిత్యజీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు, అనుసరించాల్సిన ప్రత్యామ్నాయ మార్గాలను విద్యార్థులకు వివరించారు, విద్యార్థులచే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రతిజ్ఞ చేయించారు.?ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపి వేసి, బయో– డిగ్రేడబుల్ వస్తువులను వినియోగించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను పంచుకుంటూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఎన్.సి.సి కో–ఆర్డినేటర్ తిరుపతి, ఎన్.జి.సి కో–ఆర్డినేటర్ అంజన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్.సి.సి విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంగన్వాడి టీచర్లకు 18,000 వేలు వేతనం ఇవ్వాలి

### అంగన్వాడి మండల అధ్యక్షురాలు పి.మంజులరాణి

కమ్మర్పల్లి జూన్11 (జనంసాక్షి)
కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అంగన్వాడీ టీచర్లకు 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని కమ్మర్పల్లి మండల అంగన్వాడి అధ్యక్షురాలు పి. మంజులరాణి పేర్కొన్నారు. గురువారం రోజున భీమ్గల్ ప్రాజెక్ట్ ప్రధాన కార్యదర్శి యమున మండలంలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు,ఆయాలు తాహశీల్దార్ నరేష్, మండల విద్యాధికారి నేరా ఆంధ్రయకు తమ సమస్యల వెంటనే తీర్చాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి మండల అధ్యక్షురాలు పి.మంజులరాణి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని అమలు చేయాలని,సీనియార్టీని బట్టి ఇంక్రిమెంట్ నిర్ణయించాలి,మంత్రి హామీ ప్రకారం కారుణ్య నియామకాలు త్వరగా చేయాలి, పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి, ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ అమలు చేయాలి. 2017 నుండి టిఏడీఏలు, ఇంక్రిమెంట్లు,ఇంచార్జ్,అలవెన్స్ బకాయిలు వెంటనే చెల్లించాలి. 24 రోజుల సమ్మె ఒప్పందం ప్రకారం ఈ మధ్యకాలంలో చనిపోయిన అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఆరోగ్య లక్ష్మి మెనూ చార్జీలు పిల్లలకి ఐదు రూపాయలు గర్భిణీ లు,బాలింతలకు 10



రూపాయలు గా పెంచాలి. అంగన్వాడి కేంద్రంలో వంటకు డబుల్ సిలిండర్లు మంజూరు చేయాలి. ప్రతి అంగన్వాడి కేంద్రానికి పక్కాభవనాలు నిర్మించాలి మౌలిక వసతులు కల్పించలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ శోభ,లక్ష్మి,సునంద,కౌసల్య, అంగన్వాడి ఆయాలు పాల్గొన్నారు.

## క్రీడలతో క్రమశిక్షణ, ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

- సింగరేణి ఆర్జీ.1 జీఎం డి. లలిత్ కుమార్..
- వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ఘన ముగింపు..
- చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రదానం..

గోదావరిఖని, జనంసాక్షి :
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (కేడీసీఏ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి క్రికెట్ శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ–1 ఏరియా జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్ హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు ప్రశంసా పత్రాలు (సర్టిఫికెట్లు) అందజేశారు. ఈ సందర్భంగా ఆర్జీ–1 సేవా సమితి అధ్యక్షురాలు అనిత, కేడీసీఏ ఉపాధ్యక్షులు ఎన్. మురళీధర్ రావు, క్రీడా నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం డి. లలిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల సమగ్ర వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా మానసిక చురుకుదనం, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ వంటి విలువలను అలవర్చుతాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలను కూడా జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. క్రికెట్ అనేది కేవలం బ్యాట్, బాల్‌తో ఆడే ఆట మాత్రమే కాదని, అది జట్టుగా పనిచేయడం, సమయపాలన పాటించడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం, గెలుపోటములను సమానంగా స్వీకరించడం వంటి జీవితానికి అవసరమైన ఎన్నో విలువలను నేర్పుతుందని పేర్కొన్నారు. మైదానంలో అలవర్చుకునే క్రమశిక్షణ, సహనం, పట్టుదల జీవితంలోని ప్రతి రంగంలో విజయానికి దోహదపడతాయని అన్నారు. సర్టిఫికెట్లు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేయగా, తల్లిదండ్రులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంత విలువైన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన హెచ్‌సీఏ, కేడీసీఏ ప్రతినిధులు, కోచ్‌లు, నిర్వాహకులు, సహకరించిన తల్లిదండ్రులకు జీఎం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి. కిరణ్ కుమార్, శిక్షకులు సురేష్, శేఖర్, రవికుమార్, శ్రీనాథ్, క్రీడాకారులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎదురుగా వస్తున్న ట్యాంకర్‌ను ఢీకొన్న బైక్

## ఇద్దరికి తీవ్ర గా యాలు

**సిరికొండ జూన్11 జనంసాక్షి :**
సిరికొండ మండల కేంద్రం ఊఖ పెట్రోల్ బంకు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్, ఎదురుగా వస్తున్న పెట్రోల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... తూంపల్లి గ్రామానికి చెందిన అయినాల అశోక్ (వయసు 55 సంవత్సరాలు), ఏనుగంటి సాయిలు (వయసు 40 సంవత్సరాలు )ఇద్దరూ కలిసి బైక్‌పై (నెంబర్: టూ16 ఇఔ3245) వెళ్తుండగా, ఎదురుగా వస్తున్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ ట్యాంకర్ (నెంబర్: టూ16 జః0943) వాహనాన్ని బలంగా ఢీకొట్టారు.ట్యాంకర్ కింది భాగానికి బైక్ బలంగా తగలడంతో ఇద్దరూ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. బాధితుల్లో ఒకరికి తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కాగా, తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి



తరలించేందుకు 108 కు ఫోన్ చేసారు అంబులెన్సు వచ్చివారిని జిల్లా ఆసుపత్రి కి తీసుకెళ్లారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బదిలీపై వెళ్లిన ప్రత్యేక రెవెన్యూ అధికారికి ఘన సన్మానం

**భిక్కనూరు జూన్ 11 (జనం సాక్షి):**
స్పెషల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు బదిలీపై వెళ్లిన బాలయ్యకు భిక్కనూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం పదోన్నతి పొందిన బాలయ్యను ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈసందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఆయన అందించిన సేవలను తోటి సిబ్బంది గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ సునీత, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్.ఐ నజీముద్దీన్,పరమాత్మ గౌడ్ మండలంలోని వివిధ గ్రామాల జి.పి.ఓ.లు సిబ్బంది పాల్గొన్నారు.



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు

- రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్న పెద్దపల్లి జిల్లా
- రైతుల ఖాతాల్లో రూ.1,018 కోట్లు జమ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**పెద్దపల్లి,జూన్ 11(జనంసాక్షి) :**
ఈ రబీ సీజన్ లో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా, రికార్డు స్థాయిలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లను పూర్తి చేసిందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు.ఈ రబీ సీజన్ లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 4’29’921.మెట్రిక్ టన్నల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని,ఇందుకు గాను రైతులకు దాదాపు 1,018 కోట్ల 62 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు.గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్నల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన,పెద్దపల్లి నియోజకవర్గం లో మొక్కజొన్నలు 5800 రైతుల దగ్గర నుండి 26443 మెట్రిక్ టన్నలమొక్కజొన్నను మార్కెట్ యార్డుల ద్వారా సుమారు కూడా కొనుగోలు చేశామని తెలిపారు.అకాల వర్షాల



వల్ల ధాన్యం తడిసినా,రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని, రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో 1.70 లక్షల మెట్రిక్ టన్నల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. ఇందులో భాగంగా ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్నల సామర్థ్యంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని,సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్నల గోదాము కు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్నులు, శ్రీరాంపూర్‌లో 2వేల మెట్రిక్ టన్నులు,పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్నల సామర్థ్యం గల గోదాముల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాములు ఎంతగానో ఉపయోగపడ తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి,మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, ముత్యాల నరేష్, దాడి స్వామి యాదవ్,సమా రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కొమ్ము పోచాలు, శ్రీగరి శ్రీనివాస్, అరె సంతోష్,మూల ప్రేమ్ సాగర్ రెడ్డి,నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఏసీపీ జి.కృష్ణ

- బాధితులకు సత్వరమే కౌన్సిలింగ్ ద్వారా సమస్యలు పరిష్కరించాలి
- 506 పిటిషన్లను విజయవంతంగా పరిష్కరించిన సిబ్బందినీ అభినందించిన ఏసిపి

**పెద్దపల్లి,జూన్ 11(జనంసాక్షి) :**



పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్‌ను గురువారం వార్షిక తనిఖీల్లో భాగంగా ఏసిపి జి కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని అన్ని రకాల రికార్డులను, కేసు ఫైళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జి రమేష్ బాబు ,ఎస్ఐ ఏ. రాజమణి మరియు సిబ్బందితో కలిసి ఆయన ప్రత్యేకంగా సమావేశమై, పోలీస్ స్టేషన్ పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా ఏసీపీ జి.కృష్ణ సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు: బాధ్యతాయుతమైన ప్రవర్తన: స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల సిబ్బంది అత్యంత బాధ్యతాయుతంగా మరియు మృదువుగా వ్యవహరించాలని సూచించారు.దంపతుల కౌన్సిలింగ్:కుటుంబ సమస్యలతో వచ్చే భార్యాభర్తలకు పరస్పర సహకారంతో, సరైన రీతిలో కౌన్సిలింగ్ నిర్వహించి వారి సమస్యలు సమసిపోయేలా చొరవ చూపాలన్నారు.(506)పిటిషన్ల పరిష్కారంమహిళా పోలీస్ స్టేషన్‌కు ఇప్పటివరకు వచ్చిన పిటిషన్లను సిబ్బంది సమర్థవంతంగా విచారించి, పూర్తిగా డిస్పోజ్ (పరిష్కారం)చేసినందుకు ఇంతటి ఉత్తమ పనితీరును కనబరిచినందుకు గాను సీఐ రమేష్ బాబు, ఎస్ఐ ఏ. రాజమణి ని మరియు ఉమెన్ పీఎస్ సిబ్బందిని ఏసీపీ ప్రత్యేకంగా అభినందించారు.

# వరి ధాన్యం వేగవంతనికి సహకరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, విజయ రమణారావు కు,సుల్తానాబాద్ రైతుల ఘన సన్మానం

**సుల్తానాబాద్,జూన్ 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి నియోజకవర్గంలో గత రెండు మాసాలుగా సాగిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియను రైతులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టాలు కలగకుండా అత్యంత వేగవంతంగా, పూర్తి చేసినందుకు గాను, ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ను సుల్తానాబాద్ రైతులు గురువారం,ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులు, రైతు ప్రతినిధులు ఎమ్మెల్యే కు శాలువా కప్పి, పూలమాలలతో ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే విజయ రమణారావు తన భుజాలపై వేసుకొని రాత్రింబగళ్లు శ్రమించారని కొనియాడారు. క్షేత్రస్థాయిలో ఐకేపీ సెంటర్ ఇన్చార్జ్ లు, హమాలీలు, లారీ ఓనర్లు, రైస్ మిల్లర్లు ఉన్నతాధికారులతో నిరంతరం సమీక్షలు జరుపుతూ, ఎక్కడ చిన్న సమస్య కూడా రాకుండా పర్యవేక్షించారని తెలిపారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న శాసనసభ్యులకు నియోజకవర్గ రైతాంగం ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ఈ ఘన సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రైతు నాయకులు గెలు కొమురయ్య, పల్లె (నల్ల) ముత్యాలు, జునగరి భూమయ్య, గిర్గుల ప్రభాకర్, మ్యారవేణి లక్ష్మయ్య, జునగిరి చంద్రయ్య,సహకార సంఘాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీల ఛైర్మెన్స్, పెద్ద సంఖ్యలో సుల్తానాబాద్ ప్రాంత రైతులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

- జిల్లా పరీక్షల,సైన్స్ అధికారి వి.హనుమంతు
- జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దపల్లి,జూన్ 11(జనంసాక్షి) :**
విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన,బాధ్యతా భావాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ–విత్తనం నుండి వృద్ధి వరకు 2026 వాల్ పోస్టర్‌ను గురువారం పెద్దపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఆవిష్కరించారు. స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో జిల్లా పరీక్షల,సైన్స్ అధికారి వి.హనుమంతు ఈ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రకృతిపై ప్రేమను, పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఏక్ పెడ్ మా కే నామ్ అనే అద్భుతమైన సందేశంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆశయాలకు అనుగుణంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి కేవలం మొక్కలు నాటడమే కాకుండా, వాటిని వృక్షాలుగా మార్చే వరకు సంరక్షణ బాధ్యతను ఒక కర్తవ్యంగా స్వీకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్ గూళ్ళ అంజన్ కుమార్ మాట్లాడుతూ నేడు నాటే చిన్న మొక్కే రేపటి భవిష్యత్తుకు భరోసా ఇస్తుందని, ప్రతి పాఠశాల ఒక పచ్చని ఉద్యాన వనంగా మారాలన్నదే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల



విద్యార్థులు ఈ పోటీల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి మండల విద్యాధికారి టి. సురేంద్ర కుమార్, మండల విద్యాశాఖ అధికారులు డి.లక్ష్మణ్, ఐ.విజయ్ కుమార్ తోపాటు వివిధ స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.